# బీదలవాళ్ళు

— బి. విద్యాసాగర్

“ఇంట్లోవూరికేకూకోపోతే ఏదైనా పనికి పోకూడదుటరా! వెధవ! బాగా తిరగా కూచినితినటం మరిగావు” అందిరంగమ్మ కొడుకనుద్దేశించి.

“నాకు పని యెవ్వరిస్తారే! నిదంతా యెలాకోళంకానీ” అన్నాడురాములు!

“ఇంట్లోకూకుంటే యెవ్వరిస్తారురా నాన్నని! అలా బయటికెళ్ళి కూలిపని చేస్తే డబ్బులొస్తాయికానీ”

“ఏందీ! నేనుకూడా కూలికెందుకే! అయ్యపోతున్నాడుగా!”

“అందుకని నువ్వువూరికే కూకుంటావురా!... బాగుందిరా నీవరుస! నాగాళ్ళేమిటి! ఇంటోకూకోడమే టి) నవ్వుతారురా యెవరయినావింటే!” అందిరంగమ్మ.

“మరయితే నన్ను ఏమిచేయమంటావే!”

“నామాట విని రేపు రైలుకాడ కెళ్ళరా! సామాన్లు మోస్తే కూలి డబ్బులిస్తారు”

అదికాదే! ఆనారాయణగాడు స్టేషనుకాడ ఎవరినీ కూలీచేసుకోనీయడే! పట్టిపోకిరీ యెధవ. అన్నాడు రాములు.

అయితే అయిందిలే వాడిని కాస్త మంచి చేసుకోగూడదుటరా వాడిని చూసి భయపడితేఎలా·

అన్ననుతే అలాగేచేస్తా.

మంచివాడిగిలా చూస్తుండావు గా అయ్యతెస్తున్నదికూటికిచాలటంలేదురా నువ్వుకూడా కాస్తసాయంచేస్తే అయ్య పనితేలికవుతది.

నాకుమాత్రం తెల్దేమిటే అయ్య కూడా అలిసిపోతున్నాడు.

అదేరా అయ్య మూలపడితే యింకేముంది చెప్పు నువ్వు కాస్త డబ్బులు తెస్తుంటే యేన్నేళ్ళు కుచన్నీళ్ళు ఏమంటావు.

అవునే అయ్యకూడా ముసిలోడు అయినాడు... యింకెంతో కాలం బతకడేమో అంతా అగమంతుడిదయి.

అవును కానీ రేపు పెందలాడే లేవు తాను. స్టేషనుకు పోతావా అంది రంగమ్మ.

అలాగేనే అన్నాడు రాములు.

రాముల కెందువలనో తండ్రిమూల పడిపోతాడేమోనని దిగులుపట్టుకుంది. ఎలాగయినాసరే తనగొంతులో ప్రాణం వుండగా అలాజరగటానికి వీలులేదు. తనుకూడా కష్టపడి పనిచేయాలి స్టేషనుకు వెళ్ళి కూలిచేసుకోవాలి అంతే.

ఆరాత్రి రాములకు సరిగానిద్రపట్ట లేదు ఏమిటోకలలుకంటున్నాడు. తను సంపాదిస్తునట్లు తల్లిదండ్రులను తనే పోషిస్తున్నట్లు ఏమిటో తనకే నవ్వు వస్తోంది. పదవారేళ్ళు నిండనితి నేమిటి· ఇంటిభారం మోయిట మేమిటి

మర్నాడు పొద్దున రాములు స్టేషనుకు వెళ్ళాడు, అంతాగందరగోళంగా వుంది ప్లాటు ఫారంనిండా జనం వున్నారు. నారాయణగాడు వాడి గుంపువాళ్ళతో కులాసాగా కబుర్లు చెప్పుకుంటున్నాడు. అదొక చిన్న స్టేషన్.

ఇంతలో రైలువచ్చి స్టేషనులో ఆగింది ఖానులు పెట్టెలగ్గరకు పరిగెత్తాడు. నారాయణ పరుగెత్తుకొచ్చి అడ్డంపడ్డాడు.

ఏందిరోయ్ మాతో చెప్పాపెట్టాకుండా సామాన్లు మోసికెళ్ళటమేనా

ఏమి నేనుమాత్రం కూలిచేసుకోకూడదా

ఇక్కడేమీవీలులేదు. నాతో చెప్పకుండా యెవరయినా ఈడ కూలి చేసుకోకూడదు అన్నాడు నారాయణ సగర్వంగా చూస్తూ

నీతో చెప్పేదేమిటిరాఅని రాములు సామానులు ఎత్తుకోబోయాడు

కానీ నారాయణ బలవంతంగా లాక్కొని తను మోసుకుపోయాడు, రాములు తెల్లమొగం వేసి చూస్తూ వూరకున్నాడు.

వెధవ పోకిరి వెధవ తన గాంగు వాళ్ళు తప్పితే యింకెవరు యిక్కడ కూలీ చేసుకోకూడదు బాబోలు అని మనస్సులో తిట్టుకుంటున్నాడు

రాములు ప్లాటుఫారంమీద పరుగెత్తాడు ఎక్కడికి వెళ్ళినా నారాయణ వాడి మనుష్యులుతానీ అడ్డంతగులుతున్నారు

[ తరువాయి 17వ పుటలో ]

## బీదలపాట్లు

(4వ పుట నుండి)

సాయంత్రందాకా అట్లాగే తిరిగి వట్టి చేతులతో ఇంటి ముఖంపట్టాడు.

ఏందిరా అలా దిగులుపడివచ్చినావు అంది రంగమ్మ

అ! నారాయణగాడు లేడూ! ఇవాళ కూలీ చేసుకోనీయలేదే

వాడితో విరోధం పెట్టుకుంటేఎలా! అయినా మంచిచేసుకోవాలి ఉండు? రేపు వొక రెండురూపాయలుయిస్తాను అవి పట్టికెళ్ళి వాడికియ్యి! చల్లగా దారి కొస్తాడు

అగ్గదా? బాగాచెప్పినావే! అలాగే చేద్దాము వాడికి కాస్త లంచంయిస్తేగాని దారికిరాడు అన్నాడు రాములు సంతోషంతో

మర్నాడు రాములు అనుకున్న ప్రకారం చేశాడు. ఇంట్లో రెండు రూపాయలు పట్టికెళ్ళి నారాయణకు లంచంయిచ్చాడు. అంత వాడు రాములుని తన ముఠాలో చేర్చుకున్నాడు స్టేషన్ మేష్టరుతోచెప్పి లైసెన్సుడ్ పోర్టర్ని చేశాడు.

ఆరోజునుంచీ రాములు ఆముఠాలో వొకడయాడు. రైలుప్లాట్ఫారందగ్గర అగకముందే రైలులోకి ఎక్కడం సామానులు దించటం అవీ నేర్చుకున్నాడు.

ఒక సంవత్సరం గడిచింది రంగమ్మ కొడుకు సంపాదిస్తున్నందుకు సంతోషించింది. ఉద్యోగం పురుషలక్షణం అన్నట్లు కొడుకు ఉద్యోగస్తుడు కాకపోయినా, తనపొట్ట తాను పోసుకుంటూ యింటికి నాలుగురాళ్ళు పట్టుకొస్తున్నందుకు ఆనందించింది.

ఒకరోజు రాములు స్టేషనుకు పెందలాడే వెళ్ళాడు. వర్షం వచ్చేటట్టుగా వుంది మబ్బుపట్టింది. రైలుఇంకా రాలేదు. అటు ఇటూ పచార్లు చేశాడు రాములు.

ఇంతలో వర్షంవచ్చింది చెట్టుక్రిందకు పరుగెత్తాడురాములు దూరం నుంచి రైలు వస్తున్న శబ్దం వినిపించి అటుచూశాడు కాసేపటికి రైలు ప్లాటుఫారంను సమీపించింది. ఇంకా ఆగకముందే రైలులోకిఎక్కి మిగతా పోర్టర్లకంటే యెక్కువసార్లుసామాన్లు మోసి యెక్కువ సంపాదించాలని ఆశ కలిగింది. రాములు వర్షంలోపడి పరుగెత్తాడు వేగంగా పోతు వున్న రైలుతో పరుగెత్తి వొక పెట్టె దగ్గరవున్న కడ్డీ పట్టుకోవడానికి ప్రయత్నించాడు. కాని పట్టుతప్పి పోయింది. రాములు ప్లాటుఫారంమీద వున్నవొక పెద్దమనిషి మీద పడిపోయాడు. ఇద్దరూ నేలమీద పడి గుడ్డలకు బురదఅయింది. రైలు ఆగింది ఆ పెద్దమనిషి గుడ్డలు ఖరీదు అయినందున రాములుని నానాతిట్లు తిట్టాడు రైలు యెక్కడానికి వచ్చిన వాళ్ళు అందరూ రాములును బాగా కేకలేశారు,

ఒకరోజు రాములు యింటినుంచి బయలుదేరాడు. రైలుకూత వినిపించింది, అరే! రైలువచ్చేస్తోందే అని ఆదుర్దాపడతూ పరుగెత్తాడు నాలుగు రోడ్ల జంక్షనులో పక్కసందులోనుంచి వస్తున్న లారీను చూసుకోకుండా పరుగెత్తాడు. కానీలారీవచ్చి అతనిని గుద్దుకునిలారీక్రిందపడి మరణించాడు సంపాదించి, తనకుటుంబాన్ని పోషించాలని ఆశించిన రాములు చిన్న వయస్సులోనే కన్నుమూశాడు.

తల్లి ఆశలన్నీ నిరాశలై పోయాయి బీదల పాట్లకు అంతులేదు. ★

## లెనిన్ బాబు

[11వ పుట తరువాయి]

కృష్ణమూర్తిగారు 'జమీందారు' చిత్ర నిర్మాణానికి పూనుకోవడంతో సహజంగానే శ్రీ లెనిన్ బాబు— ప్రొడక్షన్ డైరెక్షన్ శాఖల్లో ముఖ్యుడుగా కృషి గావించారు. ఈసారి నేరుగానే చిత్ర నిర్మాణంలోని అనేక మెళుకువలను అకళింపుచేసుకున్నారు, జమీందారు, బంగారుగాజులు, ధర్మదాత, సిసింద్రీ చిట్టిబాబు— ఈ నాలుగు చిత్రాల్లో సహనిర్మాతగా సహకారదర్శకులుగా అహరహం కృషిచేసి ఆ చిత్రాల విజయానికి ఎంతో దోహదంచేశారు—

ఇప్పుడు నాగేశ్వరరావు హీరోగా నటించిన 'దత్తపుత్రుడు' చిత్రానికి దర్శకత్వం వహించి ఆయనలోని ప్రతిభను మరింత రాణింప చేసుకున్నారు,

పట్టభద్రుడు, ఆజాను బాహుడు, అందగాడైన — శ్రీ లెనిన్ బాబు నేటి చిత్రదర్శకులలోకెల్ల వయసులో అతి చిన్నవారు. గత సంవత్సరమే వివాహం కాగా ఒక పుత్రునికి తండ్రి అయ్యారు

ఈ యువదర్శకుని ప్రతిభాసంపదలు మరింత పెంపొంది తెలుగు చిత్రసీమకే మణిపూసగా వెలుగొందాలని ప్రజలు, ప్రేక్షకులు ఆశించడం అతిసహజం ★